నమస్తే తెలంగాణ
నిజామాబాద్
సోమవారం 27 నవంబర్ 2023







# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# కాంగ్రెస్‌తో కన్నీళ్లే..

- 24గంటల కరెంటుపై హస్తం నేతల అక్కసు
- మూడు గంటలే చాలంటున్న కాంగ్రెస్‌ను తరిమేస్తాం..
- బీఆర్ఎస్‌తోనే నాణ్యమైన కరెంటు, రంధిలేని వ్యవసాయం
- సీఎం కేసీఆర్ హయాంలోనే పచ్చబడ్డ భూములు
- మరోసారి సర్కారునే గెలిపిస్తామంటున్న అన్నదాతలు



**బీఆర్ఎస్ ప్రభుత్వం** వ్యవసాయానికి నిరంతరాయంగా ఇస్తున్న ఉచిత కరెంటుపై కాంగ్రెసోళ్లు చేస్తున్న అడ్డగోలు వాదనలపై అన్నదాతలు మండిపడుతున్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో మాట మార్చారు. వ్యవసాయ బోర్లకు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఉచిత సలహా ఇవ్వడంతో ఎవుసంపై ఆయనకు ఉన్న తెలివి అర్థమైందంటూ కర్షకులు పేర్కొంటున్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత 24 గంటల కరెంటుతో పంటలు సమృద్ధిగా పండుతున్నాయని, దీంతో వ్యవసాయం గాడిన పడిందని చెబుతున్నారు. ఆ కాంగ్రెసోళ్లకు అధికారం ఇస్తే ఎవుసం దండుగైతదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకో మాటతో రైతులను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెసోళ్లకు ఓటుతో బుద్ధి చెబుతామని, సీఎం కేసీఆర్‌ను గెలిపించుకొని రంది లేకుండా వ్యవసాయం చేసుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

## కాంగ్రెస్‌ది రోజుకో మాట..



డిచ్‌పల్లి నవంబర్ 26 : కాంగ్రెసోళ్లు రోజుకో మాట మార్చుతున్నారు. పెట్టుబడి సాయం విషయంలో అదే జేస్తున్నారు. రైతులు, కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఇస్తామని జెప్పిండ్రు. ఇప్పుడేమో కౌలు రైతులకు ఇస్తే యజమానులకు ఇయ్యం.. యజమానులకు ఇస్తే కౌలు రైతులకు ఇయ్యమని చెబుతుండ్రు. గిప్పుడే గిట్లుంటే ముందట ముందట ఆళ్ల పాలన ఎట్లుంటదో అర్థమయితుంది. తాము అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తామని కాంగ్రెసోళ్లు చెప్పడం సరి కాదు. రైతులందరూ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి అందరూ ఒక్కసారి చాలు చేస్తే ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా మిగలదు. ఆ డబ్బులు రైతులు ఎక్కడ నుంచి తెస్తారు. కాంగ్రెస్ నాయకుల మాటలు వింటుంటే రైతులను ఆగం జేసేలా ఉన్నది. రైతులకు కిరికిరి పెట్టాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను రైతులు ఎప్పటికీ నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ కుట్రలు రైతులు గమనిస్తున్నారు.

**-దూలం కిషన్, రైతు, మల్లాపూర్**

## ఎవుసం గురించి కాంగ్రెసోళ్లకు ఏమి తెలుసు



రైతాంగానికి 3 గంటల కరెంట్ ఇస్తే చాలని 24 గంటల విద్యుత్ అవసరం లేదని కాంగ్రెసోళ్లు మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఎవుసం గురించి కాంగ్రెసోళ్లకు ఏమి తెలుసు ఇప్పుడు 10 హెచ్‌పీ మోటర్లు ఎవ్వళ్లు వాడరు. బోర్ల నుంచి ఊరే నీరు 5 హెచ్‌పీ మోటర్లకే సరిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ఎందుకు 10 హెచ్‌పీ మోటర్లు వాడుతారు. కాల్వ, రిజర్వాయర్ల నుంచి నీటిని తోడడానికి మాత్రమే 10హెచ్‌పీ మోటర్లు వాడుతరు. ఆ మోటరు కొనుగోలు ధర కూడా ఎక్కువే. పైర్ల సాగుకు 5 హెచ్‌పీ మోటర్లే సరిపోతున్నప్పుడు ఇబ్బందులు తెచ్చే 10 హెచ్‌పీ మోటర్లు ఎందుకు వాడాలి ? కాంగ్రెసోళ్లు మాట్లాడడం చూస్తుంటే వారికి వ్యవసాయంపై ఎలాంటి అవగాహన లేదు.వారు చెప్పే మాటలు రైతులను మోసం చేసే విధంగా ఉన్నాయి. వారి మాటల్ని రైతులు నమ్మే పరిస్థితిలో లేరు.

**-నర్సారెడ్డి, రైతు, మనోహరాబాద్**

## కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే బతుకులు ఆగం

కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే రైతుల బతులకు ఆగమైతాయ్. ఇప్పటికే ఎవుసానికి మూడు గంటల కరెంటు చాలని అంటుండ్రు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటుండ్రు. గిప్పుడేమో పెట్టుబడి సాయం విషయంలో మాట మార్చిండ్రు. రైతులంటే కాంగ్రెసోళ్లకు ఎందుకంత కోపమో అర్థమైతలేదు. ఆళ్లకు చేతకాకపోతే సప్పుడు దాక కూసోవాలె. రోజుకో మాట మాట్లాడుకుంటూ మమ్ములను ఆగం జేస్తుండ్రు. పెట్టుబడి సాయం కౌలు రైతులకు ఇస్తే... యజమానికి ఇయ్యరట.. యజమానికి ఇస్తే కౌలు రైతులకు ఇయ్యరట గిదేం లెక్క. కాంగ్రెస్ పాలనలో కరెంటు సరఫరా అట్లనే ఉంటుండె. ఎప్పుడు అస్తుండెనో.. ఎప్పుడు పోతుండెనో తెల్వకపోతుండె. ఎకరం పొలం పారడానికి పొద్దంతా ఎదురుచూసేటోళ్లం. పొలంకాడ రాత్రి కావలి ఉండి పొలం పారిచ్చుకునేది. ఎవుసం జేయాలంటే పాణాలు పణంగా పెట్టాల్సి అచ్చేది. తెలంగాణ సర్కారు అచ్చినంక సీఎం కేసీఆర్ 24 గంటలు ఉంటున్నది. రెండు పంటలు మంచిగ పండించుకుంటున్నాం. ఆ కాంగ్రెస్ మాకద్దు. మా కేసీఆర్ సారే మళ్లీ సీఎం కావాలె.

**-ఏలేటీ వసంత్‌రెడ్డి, రైతు, పుప్పాలపల్లి**



## మా బతుకులు మళ్లీ ఆగం జేస్తారా..

రైతులు బాగుపడడం కాంగ్రెస్ ఇష్టముండదు. 3 గంటల కరెంట్‌తో రైతులకు ఏం లాభం లేదు. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు 3 గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్లతో లాభం ఉండదు. రైతులంతా ఒకేసారి మోటర్లు చాలు చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయి. సమీపంలోని సబ్‌స్టేషన్లపైన భారం పడి ఇళ్లలో కరెంట్‌కు ముప్పు వస్తుంది. రైతుల గోస మళ్లీ మొదలవుతుంది. ఇప్పుడు తెలంగాణ సర్కారు 24 గంటల కరెంట్ ఇస్తున్నది. పంటలు మంచిగా పండుతున్నాయి. 10 హెచ్‌పీ మోటరు పెడితే భూగర్భజలాలు కిందకి పడిపోతాయి. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో రైతులమంతా సంతోషంగా ఉన్నాం. కాంగ్రెస్ వాళ్లకు ఓటేస్తే మా బతుకులు మళ్లీ ఆగం చేస్తారు.

**- గోపు రాజన్న, మిట్టాపల్లి రైతు.**



తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా చేసినోళ్లకా?

అవినీతి అరాచకాలకు కేరాఫ్‌గా మార్చినోళ్లకా?

నీ ఓటు ఎవరికి?

**తెలంగాణమా తేల్చుకో**

## మూడు గంటల కరెంటుతోటి ఏం లాభం లేదు



కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో రైతులమంతా సంతోషంగా ఉన్నాం. రైతులు బాగుపడడం కాంగ్రెస్ ఇష్టంలేదేమో. 3 గంటల కరెంట్‌తో రైతులకు ఏం లాభం లేదు. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు 3 గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లతో లాభం ఉండదు. రైతులంతా ఒకేసారి మోటర్లు చాలు చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయి. సమీపంలోని సబ్‌స్టేషన్లపైనా భారం పడి ఇండ్లలో కరెంట్‌కు ముప్పు వస్తుంది. రైతుల గోస మళ్లీ మొదలవుతుంది. ఇప్పుడు తెలంగాణ సర్కారు 24 గంటల కరెంట్ ఇస్తున్నది. పంటలు మంచిగా పండుతున్నాయి. 10 హెచ్‌పీ మోటరు పెడితే భూగర్భజలాలు పడిపోతాయి. కాంగ్రెసోళ్లకు ఓటేస్తే మా బతుకులు మళ్లీ ఆగం జేస్తరు.

**-గడ్డం సురేందర్‌రెడ్డి, ఖిల్లా డిచ్‌పల్లి, రైతు**

## కాంగ్రెసోళ్లతోటి మళ్లీ రోడ్డెక్కే పరిస్థితి అస్తది



మూడు గంటల కరెంట్ సరఫరాతోటి కనీసం ఎకరం పొలం సైతం తడిచే పరిస్థితి ఉండదు. 10 హెచ్‌పీ మోటరు పెడితే భూగర్భజలాలు అడుగంటిపోతాయి. ఈ మోటరు కొనాలన్నా రూ.50వేలకు పైగా ఖర్చవుతుంది. అంత డబ్బు యాడికెళ్లి కడతాం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచితంగా కరెంట్ సరఫరా చేస్తున్నది. కాబట్టి కరెంట్ బిల్లులతో రైతులకు బాధలు లేవు. ఇప్పుడు 24 గంటల కరెంట్‌తో పంటలు మంచిగ పండుతున్నాయి. అన్ని విధాలుగా అండగా నిలిచిన బీఆర్ఎస్‌కే మా మద్దతు.

**-మల్లేశ్, రైతు, హుస్సేన్‌నగర్**

## ఈ పదేండ్లలో కరెంట్ కష్టాలు దూరం అయ్యాయి



30 ఏండ్లుగా వ్యవసాయం చేస్తున్నా. కానీ ఈ పదేండ్లలో కరెంట్ కష్టాలు లేవు. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంటు ఇస్తే పంటలు పండించేందుకు సరిపోదు. నాకున్న భూమిలో వివిధ రకాల పంటలు పండిస్తాను. ఒక్కో పంటకు ఒక్కోసారి నీళ్లు పారిస్తాను. పొద్దున ఇస్తరో రాత్రి ఇస్తరో కాంగ్రెసోళ్ల చెప్పరు. మూడు గంటల కరెంటు ఇస్తే రైతులు ఒకేసారి మోటర్లు స్టార్ట్ చేస్తే కాలిపోతాయి. వాటిని బాగు చేసుకోవడానికి సమయం, డబ్బు వృథా అంతలోపు పంటలు ఎండిపోతాయి. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి పాలకులు కరెంట్ సరిగ్గా ఇయ్యక పంటలు ఎండిపోయేవి. ఆరుగాలం వ్యవసాయం చేసి పంటలు సాగు చేసినా చేతికొచ్చే వేళ పంటలు ఎండి చేతికందక నష్టపోయాం. మళ్లా ఆ కష్టాలు తీసుకొస్తామంటే ఊరుకోం. మాకు అండగా నిలిచిన బీఆర్ఎస్ వెంటే ఉంటాం.

**-పెద్ద సాయరెడ్డి, మునిపల్లి**

## 10 హెచ్‌పీ మోటరు మాకెందుకు



10 హెచ్‌పీ మోటరు రైతులు పెట్టాలంటే ఎంతో ఖర్చయితది. 10 హెచ్‌పీ మోటరు మాకెందుకు ఆ ఖర్చులు మా రైతులతో కాదు మరి ఎవరు భరించాలి. రైతులను కాంగ్రెస్ అయోమయంలో పడేస్తున్నది. 10 హెచ్‌పీ మోటరుకు ఇప్పుడు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు పని చేయవు. అంత పెద్ద మోటరు రైతులకు అవసరమా? రైతులను ముంచడానికే కాంగ్రెస్ నాయకులు తలో మాట మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇస్తున్న కరెంట్ కరెక్ట్ ఉంది. 24 గంటలు ఉచితంగా ఇస్తుండ్రు. రైతులందరం సంతోషంగా ఉన్నాం.

**-గ్యానాజీ అంజిరెడ్డి, రైతు, ముల్లంగి**

## రేవంత్‌రెడ్డి మాకు యముడులెక్క దాపురించిండు



రేవంత్‌రెడ్డి మాకు యముడు లెక్క దాపురించిండు. ఎవుసం మీద అవగాహన లేకపోవుడుతోటి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుండు. సాగుకు మూడుగంటల కరెంట్ సరిపోతుందని చెబుతూ రైతులను మోసం చేయాలని చూస్తున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు ప్రస్తుతం ఎక్కడ వాడతలేరు. ఎక్కువ మంది రైతులు 5 హెచ్‌పీ మోటర్లు వాడుతున్నారు. మూడు గంటల కరెంట్‌కు 10 హెచ్‌పీ మోటరు వాడితే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం ఖాయం. నాకు మూడెకరాల వరి పొలం ఉన్నది. రెండు పంటలూ వరి వేస్తాను. 5 హెచ్‌పీ మోటరు ఉంది. కాంగ్రెసోళ్ల మాటలు వ్యవసాయ రంగానికి, రైతులకు మేలు చేసేలా లేవు. ఎన్నికల్లో మరోసారి రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ను బొందపెడతాం.

**-రామకృష్ణ, రైతు, ఘన్‌పూర్**

## మళ్లా పొలాల కాడ జాగరం చేసుడె..



గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండగా కరెంట్ బాధలు చాలా ఉండేవి. కరెంట్ ఎప్పుడు వస్తుంది తెల్వకపోతుండె. కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు కరెంట్ తిప్పలు చాలా ఉండేవి. పంటలకు నీళ్లు పెట్టేందుకు పొలం కాడ జాగారం చేస్తుంటిమి. రాత్రి పూట పొలాల కాడికి పోయి పురుగు, బూసి కుట్టుడుతోటి, కరెంటు షాకులతోటి మస్తు మంది సచ్చిపోయిండ్రు. అప్పటి రోజులు గుర్తు చేసుకుంటే మస్తు భయమైతది. కరెంట్ లోడ్ ఎక్కువై వారంలో మూడు నాలుగుసార్లు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండె. ఇప్పుడు 24 గంటలు ఫుల్‌గా కరెంట్ ఉంటుంది. నీళ్లు పుష్కలంగా ఉంటున్నాయి.

**-వారాల భాజన్న, రైతు, ఖిల్లా డిచ్‌పల్లి**

## మూడు గంటల కరెంట్ ఇస్తే మళ్లీ కష్టాలే



తెలంగాణ గవర్నమెంట్ 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇస్తున్నప్పటి నుంచి మొత్తం పొలం పండుతుంది. ఒక గుంట కూడా ఎండిపోతలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోసం రాత్రి పగలు లేకుండా పొలాల పొంటి తిరుగుతుంటిమి. మస్తు తిప్పలు పడ్డాం. ప్రాణం అరచేతిలో పెట్టుకుని అప్పుడు బాయిల కాడ కరెంట్ కోసం వేచి ఉంటుంటిమి. కరెంట్ టైమ్‌కి రాకపోతే అక్కడే పండుకునేటోళ్లం. కేసీఆర్ గవర్నమెంట్ అచ్చినంక పొద్దున్నే బాయికాడికి పోయి పొలాలకు నీరుపారించి సాయంత్రం బంద్ చేసి వస్తున్నాం. రైతులకు కరెంట్ వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా కేసీఆర్ మస్తు సౌలత్ చేసిండు.

**-నీరడి పద్మయ్య, రైతు, బర్దిపూర్**

## ఇట్లయితే ఎవుసం ఆగమైతది



మూడు గంటల కరెంట్ ఇస్తే రైతులకు సరిపోదు. ఇట్లయితే ఎవుసం ఆగమైతది, రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆ మూడు గంటలు ఏ సమయంలో ఇస్తారు కూడా తెల్వదు. అప్పుడు రాత్రిపూట పొలం కాడనే పండేటోళ్లం. కరెంట్ కోసం ఎదురు చూసేవాళ్లం. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే దానికి అయ్యే ఖర్చు కాంగ్రెస్ ప్రభుత్వం భరిస్తాదా. 10 హెచ్‌పీ మెటార్ పెట్టుకుంటే లోడ్‌పడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. భూమి లోపల ఉన్న నీళ్లు కూడా అయిపోతాయి. పంటలు ఎండిపోతాయి. నష్టాల పాలవుతారు. 24 గంటలతో రెండు పంటలు పడ్డించుకుంటున్నాం. 3 గంటల కరెంటుతో పంటలు ఎట్లా పండుతయో కాంగ్రెసోళ్లకే తెలియాలి.

**-రూపాల గంగారెడ్డి, రైతు, జక్రాన్‌పల్లి**

## 50ఏండ్ల పాలనలో చెయ్యనోళ్లు ఇప్పుడు చేస్తారా



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన కేసీఆర్ సారు కరెంటు కష్టాల నుంచి రైతాంగాన్ని గట్టెక్కించారు. 50 ఏండ్ల పాలనలో ఏమీ చేయనోళ్లు ఇప్పుడు చేస్తామని చెబితే ఎవరు నమ్ముతారు. రైతులు కేసీఆర్ సార్ నాయకత్వాన్నే నమ్ముతారు. రైతులకు నీళ్లు, కరెంట్ పెట్టుబడికి సాయం కేసీఆర్ సారే ఇచ్చిండు. అన్నం పెట్టినోడిని విడిచిపెట్టి దొంగ మాటలు చెప్పే వారి మాటలు రైతులు నమ్మరు. రైతు రాజ్యంగా ఉంది మన కేసీఆర్ పాలన. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు ఎంతో బాగున్నాయి.

**-ఎం.రాజు, రైతు, మనోహరాబాద్**